# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం 26.03.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## 42 ఏళ్ల కాంగ్రెస్ అనుబంధానికి ముగింపు పలికిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**వాస్తవం, జగిత్యాల, మార్చి 25**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్‌లో వేలాది మంది అనుచరుల సుమారు నాలు గు దశాబ్దాలకు పైగా కొనసాగిన కాంగ్రెస్ పార్టీతో తన ఆయన కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.కొంతకాలంగా పార్టీలో తనకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదనే అసంతృప్తితో ఉన్న జీవన్ రెడ్డి, ఈ పరిస్థితుల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను అధికారికంగా విడుదల చేస్తూ, పార్టీతో ఉన్న 42 ఏళ్ల రాజకీయ అనుబంధాన్ని తెంచుకు న్నారు.జీవన్ రెడ్డి నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారగా, ఆయన భవిష్యత్ రాజకీయ ప్రయాణంపై ఆసక్తికర చర్చలు కొనసాగుతున్నాయి.

# ఎంతమందిని తొక్కుతవ్?

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజీనామా నిర్ణయం హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు, వ్యవహారశైలిపై ఎన్నడూ లేనంతగా నిప్పులు చెరిగారు. 'ఆత్మ గౌరవం లేని చోట ఉండలేను' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.



## సీఎం రేవంత్‌పై జీవన్ రెడ్డి ధ్వజం



- వేం నరేందర్ రెడ్డి ఎవరు?
- ఆయన పార్టీకి చేసిన సేవ ఏంటి?
- రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం సరియైనదేనా?
- అడుగులకు మడుగులొత్తేవారికే పదవులా?
- బతకొచ్చిన పోచారానికి సలహాదారు పదవా?
- 20 నెలల కాలంలో ఆయన ఇచ్చిన సలహాలేంటి?
- ఫిరాయింపులను ప్రోత్సహించవద్దని చెప్పినా వినలేదు
- ఎంపీగా దానం నాగేందర్ పోటీ తప్పుడు నిర్ణయం
- సీఎం రేవంత్ నిర్ణయాలతో పార్టీకి అప్రతిష్ఠ
- అవమానాలు భరించుకుంటూ పార్టీలో ఉండాలా?

బతుకు దెరువు కోసం వచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి సలహాదారు పదవి ఇస్తారా? ఇంకా ఎంత కాలం అవమానాలు? కాంగ్రెస్ పార్టీలో ఎవరూ ఎదగొద్దని రేవంత్ ఇదంతా చేస్తున్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం నడిచే నన్ను అణగదొక్కుతారా? అసలు ఎవరీ వేం నరేందర్ రెడ్డి?. సీనియర్ నేత చిన్నారెడ్డిని ఆత్మహత్య చేసుకునే స్థాయికి దిగ జార్చారు. నిజానికి నేను పీసీసీ చీఫ్ కావాల్సింది.. కానీ, రేవంత్ కుటిల రాజకీయాలు చేసి సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చక్రం తిప్పారు.

11లో..

వచ్చే ఎన్నికల్లో గెలిచేది మేమే..నేనే సీఎం ఎవడు అడ్డొస్తాడో చూస్తా..తొక్కుతా...చీరుతా..ఇదే నా సవాల్ అంటూ చెలరేగిపోవడం వెనక మర్మం పక్క పార్టీలను ఉద్దేశించి కాదు.పార్టీకి పూర్తి మెజార్టీ వస్తే ఎవరు సీఎం అయితే పక్క పార్టీలు ఎందుకు అడ్డుకుంటాయి? వాటికి ఏం అవసరం? అయితే సీఎం పదవికి అడ్డొస్తే తొక్కుతా అనే పద ప్రయోగం వెనక స్వంత పార్టీ సీనియర్ నేతలని ఉద్దేశించి చేసినవే.ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు.

**కె.ఆర్ ఉన్నమాట**

- రేవంత్ రెడ్డి వలసవాదంపై మొదలైన అసలైన ప్రకంపన
- సూటిగా చీల్చిచెండాడిన జీవన్
- సహేతుకమైన ప్రశ్నలకు సమాధానం దొరుకునా?
- ప్రతి విమర్శలతో ఎదురుదాడా?

---

### ఏప్రిల్ 1 నుంచి
## చికెన్ షాపుల బంద్



**హైదరాబాద్:** పౌల్ట్రీ కంపెనీల విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణలో చికెన్ వ్యాపారులు ఆందోళనకు దిగుతున్నారు. తక్కువ మార్జిన్ కారణంగా నష్టాలు ఎదుర్కొంటున్నామని పేర్కొంటూ, ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపులను బంద్ చేయాలని నిర్ణ యించారు. పౌల్ట్రీ కంపెనీలు ఇచ్చే మార్జిన్ సరిపోవడం లేదని వ్యాపారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వ్యాపారం నష్టాల్లోకి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు.చికెన్ ధరలు పెరిగినా, మధ్య వర్తుల విధానాల వల్ల తాము లాభపడడం లేదని వ్యాపారులు అం టున్నారు. తమ సమస్యలను పౌల్ట్రీ కంపెనీలకు పలుమార్లు తెలియజేసినా, సరైన స్పందన రాలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తమ డిమాండ్లు పరిష్క రించ కపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా చికెన్ షాపులను మూసివేస్తామని హెచ్చ రించారు.ఏప్రిల్ 1 నుంచి బంద్ ప్రారంభమవుతుందని ప్రకటించారు. చికెన్ షాపుల బంద్ వల్ల వినియోగదారులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రభుత్వం మధ్యవర్తిత్వం వహించి సమస్యను పరి ష్కరించాలని వ్యాపారులు కోరుతున్నారు.

## పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**భయపడకండి : మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్:** రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు.రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ స్టాక్ రాష్ట్రంలో ఉందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సివిల్ సప్లై శాఖ మొత్తం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. ప్రజలు రూమర్స్, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రమ్స్, కంటైనర్లలో పెద్ద ఎత్తున ఇంధనం నిల్వ చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇక, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని చెప్పారు. పెట్రోల్ బంక్‌లు అనవసరంగా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, చెన్నై వంటి నగరాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నా యని ఆయన పేర్కొన్నారు. అయితే బంక్‌లకు ఎలాంటి క్రెడిట్ సమస్యలు లేవని, సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు.

### కవిత కొత్త పార్టీ ప్రకటనకు
## ముహూర్తం ఖరారు

**శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశం**



**హైదరాబాద్:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబం ధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలం గాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి.ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.

## సోమనపల్లిలో ఉపాధి హామీ కూలీలను కలిసిన మనాలి ఠాకూర్



వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు రాజ్ ఠాగూర్ సతీమణి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామంలోనిఆంజనేయస్వామి దర్శించుకోవడం జరిగింది అలాగే గుడి లో పూజారి నేరేడు కొ మ్మ పట్టాభి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి పూజారులు నేరేడు కొమ్ము పట్టాభి తో, భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్, సోమనపల్లి సర్పంచ్ గుంట బాపు, ఆకనపల్లి మాజీ సర్పంచ్ మెరుగు పోచం, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాదె సుధాకర్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని తనిఖీ చేసిన తాసిల్దార్ జ్యోతి



వాస్తవం : మోత్కూర్

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం తహసిల్దార్ పి. జ్యోతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, స్టోర్ రూమ్ లోని కూరగాయలు, బియ్యాన్ని పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పదోతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులతో మాట్లాడి సలహాలు సూచనలు చేసి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. చేశారు. భోజనం బాగుందా అని ఏమైనా ఇబ్బందులు ఉన్నాయ అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఎస్ ఓ యాదమ్మ మరియు జ~ా గణిత ఉపాధ్యాయురాలు ఎష్ట్ర.లక్ష్మీభాయ్ ఉన్నారు.

## బార్ కౌన్సిల్ సభ్యుడికి ఘన సన్మానం



వాస్తవం : వేములవాడ

తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికై తొలిసారిగా వేములవాడ బార్ అసోసియేషన్‌కు విచ్చేసిన జి కిరణ్ కుమార్‌ను బుధవారం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం శాలువాతో ఘనంగా సన్మానించి, రాజన్న చిత్రపటం తో పాటు ప్రసాదాన్ని అందించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జి కిరణ్ కుమార్ మాట్లాడుతూ .... భవిష్యత్తులో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అలవరచుకోవాలి

### రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత
### డీసీపీ బి. రామ్ రెడ్డి
### రామగుండం రైల్వే స్టేషన్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించిన రామగుండం పోలీస్ శాఖ





వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్టణంలో రైల్వే స్టేషన్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం రామగుండం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం డిసిపి బి రామ్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనపెంపొందించేందుకు నిర్వహిస్తున్న "అరైవ్ – అలైవ్" మూడో దశ కార్యక్రమంలో భాగంగా, రామగుండం పోలీస్ ఆధ్వర్యంలో రామగుండం రైల్వే స్టేషన్ వద్ద ఈరోజు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి డీసీపీ పెద్దపల్లి బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ , రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరై ఆటో డ్రైవర్లను ఉద్దేశించిప్రసంగించారు. అలాగే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అధిక ప్రయాణికులను ఎక్కించకూడదని, వేగ పరిమితులను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు నడిపినప్పుడు హెల్మెట్ ఫోర్ వీల్స్ నడిపినప్పుడు సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను వివరించి, సురక్షిత డ్రైవింగ్అలవాట్లుఅలవరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్ ,రామగుండం ఎస్సై సంధ్యారాణి, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్
### ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలని పిలుపు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలో. ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో హౌసింగ్ మోడల్ హౌస్‌ను ఆమె అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఎంపికైన పైలెట్ గ్రామం గుండారంలో పండుగ వాతావరణంలో. గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సిద్దాల అఖిల, కంకణాల శ్రీలత, ఇందిరాల మమత, లకావత్ సునీతలకు చెందిన ఇండ్లను ప్రారంభించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఫిల్లర్ రూఫింగ్‌తో ఖర్చు తగ్గింపు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక"లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వరకు వివిధ శాఖల ద్వారా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ హౌస్‌లో ఫిల్లర్ రూఫింగ్ విధానాన్ని ఉపయోగించడం వల్ల నిర్మాణ ఖర్చు తగ్గడమే కాకుండా ఇంటి లోపల ఉష్ణోగ్రత కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల్లోనే ఇండ్ల నిర్మాణం జరిగేలా అవగాహన కల్పించాలని, అవసరమైన సామగ్రి, కార్మికులు అందుబాటులో ఉండేలా చూడాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు.

# మేడిపల్లి ట్రైబల్ ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో గల ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పరిశీలించి, శుభ్రత మరియు నిర్వహణపై దృష్టి సారించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా స్థాయిని తెలుసుకున్నారు.వసతి గృహాన్ని తనిఖీ చేసి, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, తాగునీటి వసతి, శుభ్రత పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. భోజనశాలను పరిశీలిస్తూ, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతపై ఆరా తీశారు.పాఠశాలలో ఉన్న సమస్యలు, మౌలిక సదుపాయాల లోపాలపై ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు జారీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన వసతి, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓఅద్దూరి బాబు, డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ గౌడ్, సర్పంచ్ పవిత్ర దేవేందర్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా

### డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 84 మంది మందు బాబులకు జరిమానాలు

### వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్



వాస్తవం : వేములవాడ ఆర్ సి ఇంచార్జ్

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 84 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా17 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు, 46 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమాన,21 మందికి ఒక్కొక్కరికి4000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు..వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ఎస్.ఐ రామ్మోహన్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ... ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఆరెకటిక అభివృద్ధి సంఘం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

రాష్ట్ర ఆరెకటిక అభివృద్ధి సంఘం ప్రతినిధులు మంత్రి పొన్నం ప్రభాకర్ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొంపల్లి అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆరెకటిక సమాజానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న బీసీ–డి వర్గం నుండి బీసీ–ఏ వర్గంలోకి మార్చాలని ప్రధానంగా కోరారు.అలాగే ఆరెకటిక సమాజానికి సంబంధించిన వివిధ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని, ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడాలని మం త్రి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా బీసీ కమిషన్‌కు లేఖ రాసి సంబంధిత శాఖలకు పంపిస్తానని తెలిపారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.

# బిజెపి ప్రశిక్షణ తరగతులు

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ



వాస్తవం : వర్ధన్నపేట

భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 సమోరోప్ (ముగింపు) కార్యక్రమం మండల అధ్యక్షురాలు కొండేటి అనిత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన డాక్టర్ వన్నాల వెంకటరమణ నూతనంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన తర్వాత మొదటిసారి వర్ధన్నపేట మండలానికి విచ్చేసినందున వారిని మర్యాదపూర్వకంగ సన్మానించినారు ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జన సంఘం నుండి 1951 నుండి ఇప్పటివరకు దినదిన ప్రవర్తమానంగా ఎలా ఎదిగిందో అప్పటినుండి ఇప్పటివరకు పార్టీ ఎదుగుదలకు కృషి చేసిన నాయకుల గురించి కొనియాడారు గతంలో బిజెపి నుండి మొట్టమొదటిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అటల్ బీహార్ వాజ్పేయి నుండి ఇప్పటి మన ప్రధాని నరేంద్ర మోడీ వరకు జాతీయ దృక్పథంతోని దేశమంతా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ సమాన భవంతో చూస్తూ దేశాన్ని ఐక్యతగా ఉంచుతూ వికసిత్ భారత్ గా మార్చేందుకు 2047 వరకు ప్రపంచంలోనే మన దేశాన్ని అగ్రగామి దేశంగా నిలబెట్టేందుకు దేశాన్ని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా కృషి చేస్తున్నారని కొనియాడారు ఇలాంటి పార్టీలో భాగమైనందుకు మనమందరం అదృష్టవంతులుగా భావిస్తూ మన వంతు కృషిగా నరేంద్ర మోడీ గారి బాటలో నడుస్తూ పార్టీ సిద్ధాంతాలను అవగాహన చేసుకుని సుశిక్షితులైన కార్యకర్తలుగా ఈ శిక్షణలో నేర్చుకున్న ప్రతి దానిని ఆచరిస్తూ పార్టీని బలోపేతం చేయాలని రానున్న అసెంబ్లీ ఎలక్షన్లలో జిల్లాలోనే మన నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవాలని దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, ప్రశిక్షణ అభియాన్ సహ కన్వీనర్ గాడ్లపాటి మంజులారెడ్డి, ఎస్సీ మచ్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ మైసా రాములు, కట్రియాల సర్పంచ్ రాయపురం రమ్య/రాజు, నాంపల్లి యాకయ్య, తేజ నాయక్, అదుపరాజు, సోమిరెడ్డి, శ్రీరాముల సంపత్ ,నక్క రవి, గిరి మున్సిపాలిటీ ఎన్నికల లో కౌన్సిలర్ గా పోటీ చేసిన ప్రతి ఒక్కరు బూతు స్థాయి నుండి వివిధ స్థాయిలలో బాధ్యతలు గల కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రామప్రభు ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభం





వాస్తవం : మియాపూర్

మియాపూర్ 240 డివిజన్‌లో స్థానిక నాయకుడు అట్టేపల్లి రామప్రభు మియాపూర్ ప్రజల ఆరోగ్యరీత్యా ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్‌ను ఈరోజు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు అత్యవసర సమయాల్లో వైద్య సాయం త్వరితగతిన అందాలనే ఉద్దేశంతో ఈ అంబులెన్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ ఏర్పాట్లు చేసిన రామప్రభును ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు శేర్లింగంపల్లి కాంగ్రెస్ కోఆర్డినేటర్ రఘునాథ్ రెడ్డి అట్టేపల్లి పురుషోత్తం శర్మ సమ్మెట ప్రసాద్ డాక్టర్ రవికుమార్ చౌదరి నరసింహారెడ్డి రాజేంద్రప్రసాద్ స్వామి ఆంజనేయులు ప్రసాద్ నాయుడు ఏ ఆర్ పి టీం సభ్యులు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రతిభ కళాశాల ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం



వాస్తవం : కాటారం

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రతిభ గురుకుల కళాశాలల్లో 2026–27 విద్యాసంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ములుగు, జయశంకర్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి ఆదేశాల మేరకు కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రధానోపాధ్యాయురాలు ఆసనాడ మాధవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పదహారు ప్రతిభ గురుకుల కళాశాలల్లో ప్రవేశం కోసం ప్రతిభ ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలిపారు.ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19న నిర్వహించనుండగా, దరఖాస్తులను మార్చి 12 నుండి ఏప్రిల్ 7 వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు పూర్తిగా ఉచితమని స్పష్టం చేశారు. ఆసక్తి గల విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 8333800221 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## ఎస్ఐ జిల్లెల్ల రమేష్

వాస్తవం : చందుర్తి

రోడ్డు భద్రత నియమాలను బాధ్యతగా పాటించి వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ప్రాణ రక్షణ కంటే ఏది ముఖ్యం కాదని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ పేర్కొన్నారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండల కేంద్రంలో ఎస్ఐ ఆధ్వర్యంలో బుధవారం వాహనదారులకు, గ్రామస్తులకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... వాహనదారులు రోడ్డుపై వెళ్లేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని, స్వీయ రక్షణ పద్ధతులు పాటించాలని సూచించారు. ఎదుటివారు పొరపాటు చేసినా, మన అప్రమత్తత మనల్ని ప్రమాదాల నుండి కాపాడుతుందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, ఇది ప్రమాద సమయంలో ప్రాణరక్షణ కవచంలా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం నేరమని, దానివల్ల కలిగే తీవ్ర పరిణామాల వల్ల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని హెచ్చరించారు. అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటివి ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మండల నాయకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## ధర్మారంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల తయారీ కేంద్రం ప్రారంభం

వాస్తవం : కోనరావుపేట

రైతులు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం ధర్మారంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల తయారీ కేంద్రంలో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సేంద్రియ ఉత్పత్తుల తయారీ కేంద్రంలో కషాయాలు, సేంద్రియ ఎరువు అలాగే తయారీ విధానం పశువుల పెంపకం ఇతర అంశాలను కలెక్టర్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు రైతులకు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు. జిల్లాకు 9 బయో ఇన్ పుట్ రిసోర్స్ సెంటర్ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల తయారీ కేంద్రాలు) మంజూరు చేసిందని వెల్లడించారు. ఒక్కో కేంద్రానికి లక్ష రూపాయలు అందజేసిందని తెలిపారు. ఆయా కేంద్రాల్లో సేంద్రియ ఎరువులు, కషాయాలు ఆవు పేడ ఇతర పదార్థాలతో సిద్ధం చేసిన వాటిని రైతులు సాగులో వినియోగించుకునేందుకు తోడ్పాటు అందించేందుకు ఈ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు రైతులు తమ పరిధిలోని సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తి తయారీ కేంద్రాలు సందర్శించి సాగులో ఆయా ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ ఆర్థికంగా భరోసా ఇస్తుందని తెలిపారు. దీంతో నేలకు పర్యావరణానికి ఎంతో మేలు అని కలెక్టర్ వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ నటరాజ్, తదితరులు, రైతులు పాల్గొన్నారు.



# హరీష్ రావును విమర్శించే స్థాయి సీఎం రేవంత్ రెడ్డికి లేదు

## సిద్దిపేటలో గెలిచిన వ్యక్తికి మంత్రి పదవి హామీ

## అసలు వచ్చే ఎన్నికల్లో నీ పరిస్థితి ఏంటో తెలుసుకో రేవంత్

## సిద్దిపేట అభివృద్ధి గురించి యావత్ తెలంగాణతో పాటు దేశ ప్రజలకు తెలుసు

## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రామచంద్ర రెడ్డి

వాస్తవం : దౌల్తాబాద్

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను విమర్శించే స్థాయి సీఎం రేవంత్ రెడ్డికి లేదని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కట్టెగుమ్ముల రామచంద్ర రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తిని మంత్రిగా చేస్తానని చెప్పడం ఆయన పగటి కలగానే మారుతుందని ఎద్దేవా చేశారు. సిద్దిపేట అభివృద్ధి, హరీష్ రావు చేస్తున్న కృషి గురించి తెలంగాణతో పాటు దేశంలో కూడా అందరికీ తెలుసని అన్నారు. హరీష్ రావు సామర్థ్యాన్ని గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హరీష్ రావును తన క్యాబినెట్ లోకి తీసుకున్నారని గుర్తు చేశారు. ఈ విషయాన్ని గుర్తుంచుకొని రేవంత్ రెడ్డి మాట్లాడాలని ఆయన హెచ్చరించారు. అడ్డదారిలో పార్టీలోకి వచ్చి, ప్యాకేజీలు, మూటలతో చాలామంది సీనియర్లను తొక్కేసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి ఇలాంటి నీచమైన ఆలోచనలే వస్తాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి నోరు విప్పితే ఒట్లు, తిట్లు, శాపనార్థాలు తప్ప పాలన గురించి మాట్లాడడం లేదని అన్నారు. హరీష్ రావును విమర్శిస్తే యావత్ తెలంగాణ ప్రజలను విమర్శించినట్టే అన్నారు. ప్రతిపక్షాలు పరిపాలన గురించి ప్రశ్నిస్తే తన దగ్గర రూపాయి లేదని ఏమైనా ఉంటే మీరే పంచాలని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. సీఎం పదవి చేతకాకపోతే రాజీనామా చేయాలి తప్ప ఎప్పుడూ కేసీఆర్ కు టుంబాన్ని నిందించడం,విమర్శలు చేయడం మానుకోవాలన్నా రు.నిజంగా పరిపాలన చేయాలనే ఉద్దేశం ఉంటే కేవలం పాలన గురించి ఆలోచించి అడుగులు వేయాలే తప్ప ఎప్పుడూ ఒకే కు టుంబాన్ని టార్గెట్ చేయడం మానుకోవాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తే ఎవరు చెప్పినా చెప్పకున్నా ప్రజలే ఆశీర్వదిస్తారని అన్నారు.కానీ హామీలు ఇవ్వకుండా కాలం వెళ్లదీస్తూ హామీలు అమలు చేయక ఇష్టం వచ్చిన ట్లు వ్యవహరిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.



# హుస్నాబాద్ బెజ్జంకి బస్సు సర్వీస్ ప్రారంభం

వాస్తవం : హుస్నాబాద్

ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు హుస్నాబాద్ బస్ స్టేషన్ నుండి బెజ్జంకి కి బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నట్లు హుస్నాబాద్ డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. హుస్నాబాద్ నుండి ఉదయం గం. 9 లకు బయలుదేరి వయా మైసంపల్లి, చంచల్ చెరువుపల్లి, కోహెడ మీదుగా బెజ్జంకి కి గం.10 వరకు చేరుకుంటుందని తెలియజేశారు. తిరిగి బెజ్జంకి నుండి ఉదయం గం.10:10 లకు బయలుదేరి గం.11:20 లకు హుస్నాబాద్ కు చేరుకుంటుందన్నారు. దీంతో కోహెడ, బెజ్జంకి తదితర ప్రాంతాలకు వెళ్లగోరు ప్రయాణికులు అలాగే హుస్నాబాద్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రయాణికులు ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# స్పెషల్ ఇంటెన్సి రివిజన్ సమీక్ష



వాస్తవం : వేములవాడ

త్వరలో జరుగనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కి నియోజకవర్గంలో బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల పరంగా బూత్ ఏజెంట్ల నియమాకంపై వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ డిఓ వి రాధాభాయి అధ్యక్షతన బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలన్న ఉద్దేశ్యంతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక ఓటర్ల సవరణ పేరిట త్వరలో కార్యక్రమం చేపట్టబోవుచుండేనని, అందుకు వేములవాడ నియోజకవర్గం స్థాయిలో నున్న 262 పోలింగ్ కేంద్రాల్లో ప్రభుత్వ పరంగా ప్రతి పోలింగ్ బూత్ కు ఒకరి చొప్పున 262 మందిని బూత్ లేవల్ అధికారులనునియమించడం జరిగిందని ఆర్డిఓ రాధా బాయి తెలిపారు.గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నుండి ప్రతి బూతుకు ఒకరు చొప్పున 262 బూతులకు బూత్ లేవల్ ఏజెంట్స్ ను అన్ని వివరాలతో త్వరగా తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ వి నిత్యానందరావు, బిఆర్ ఎస్ ఉ పొలాస నరేందర్, బిజెపి పార్టీ పిన్నింటి హన్మాండ్లు, టిడిపి పార్టీ చింతలకోటి రామస్వామి గౌడ్, తహసీల్దార్ ఎ జయంత్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

# పదోతరగతి పరీక్ష కేంద్రాలు పరిశీలన




## స్పెషల్ ఆఫీసర్ అంబాజీ

వాస్తవం : లక్ష్మణ చందా

మండలంలోని లక్ష్మణ చందా మరియు వడ్యాల్ పదవ తరగతి పరీక్ష కేంద్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ అంబాజీ మరియు ఎంపీడీవో రాధ రాథోడ్ పరిశీలించారు. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అధికంగా ఉత్తీర్ణత సాధించడంతో జీవితంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపారు. అనంతరం పోట్టపల్లి కె లోని ఇందిరమ్మ ఇండ్లను, మరియు నర్సరీలను పరిశీలించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు రోజుకు రెండు పూటలు మొక్కలకు నీరు అందించాలని తెలిపారు. ప్రజలకు తాగునీటి సమస్యలు ఉండకూడదని చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో ఆయా గ్రామాల సర్పంచ్లు ఒస రవి, ముఖేష్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక రెడ్డి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

వారంలో రెండు రోజులు సేవలు అందుబాటులో

ఎల్లారెడ్డిపేటలో భవిత కేంద్రం ప్రారంభం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో భవిత కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర పరిధిలో ఉన్న దివ్యాంగుల సంఖ్య, వారికి అందించే సేవల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేటలో భవిత కేంద్రం అందుబాటులోకి రావడం ద్వారా దివ్యాంగ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కేంద్రంలో ప్రతి బుధవారం, గురువారం ఐఈఆర్పీ (IERP), ఫిజియోథెరపిస్ట్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.తరువాత మండల సమాఖ్య భవనాన్ని పరిశీలించి సభ్యుల సంఖ్య, స్వయం ఉపాధి కార్యక్రమాలు, సంఘాల ఆర్థిక కార్యకలాపాలపై ఆరా తీశారు. అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# బిజెపి నాయకుడికి సందుపట్ల రాజిరెడ్డికి శ్రద్ధాంజలి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు శ్రీ రాజిరెడ్డి గ గుండెపోటుతో ఆకస్మాత్తుగా పరమపదించడం పార్టీకి తీరని లోటుగా నిలిచింది. నేడు వారి దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి వారి చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా గోపి గారు మాట్లాడుతూ రాజిరెడ్డి పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజిరెడ్డి గారికి ఘన నివాళులర్పించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టులు సరికాదు

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

ఛలో అసెంబ్లీ వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్



వాస్తవం : వేములవాడ

రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేయడం సరికాదని, విద్యకు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ కోరారు.వేములవాడలో బుధవారం ప్రశాంత్ మాట్లాడుతూ.. .తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్స్ విడుదల చేయాలని, బడ్జెట్ సవరించి కనీసం 20 శాతం నిధులు విద్యరంగానికి కేటాయింపు చేయాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని ,యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్. టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ.భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో అసెంబ్లీ సందర్భంగా ప్రజా పాలన పేరుతో పాలన చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్ట్ చేసింది.అర్ధరాత్రి ఇండ్లకు ,హాస్టల్స్ కు,యూనివర్సిటీలకు పోలీసులను పంపి నిందితులు లాగా అక్రమంగా అరెస్ట్ చేశారు. వందలాది మంది నాయకులను రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో అర్ధరాత్రి నుండి అరెస్ట్ చేయడాన్ని, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ ఖండించారు.రాష్ట్రంలో సుమారు 9500 పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజులు పెండింగ్ ఉన్నాయని, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు ,కెజిబివిలు 70 శాతం అద్దె భవనాలలో నడుస్తున్నాయని, యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ. చేయాలని డిమాండ్ చేశారు.పేద విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, తరగతులు పేదలు చదువుకునే బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు కూడా 218 కోట్లు పెండింగ్ ఉన్నాయని వాటిని కూడా.తక్షణమే విడుదల చేయాలని ఆయన కోరారు.ఈ సమస్యలు పరిష్కారం చేయమంటే రేవంత్ రెడ్డి సర్కారు ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని అన్నారు.వారు నియమించిన విద్యా కమిషన్ రాష్ట్రంలో ఉన్న సమస్యలను ఓపెన్ గా బయట పెట్టిందని ఆయా. సమస్యలు పరిష్కారం కావాలంటే కనీసం 18 శాతం నిధులు కేటాయించాలని చెప్పిందని కానీ ఈ వినపడని ప్రభుత్వం ఆ సిఫారసులు పెడ చెవిన పెడుతుందని అన్నారు.ప్రజాపాలనలో అరెస్టులు ఉండవని చెప్పిన రేవంత్ రెడ్డి నిజమైన ప్రజాపాలన అయితే నిర్బంధ అరెస్టులు ఎందుకని సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు.ఈ అక్రమంగా అరెస్ట్ చేసిన విద్యార్థి నాయకులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన, కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ అరెస్టులను మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రీరాముల సంజన, జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ పాల్గొన్నారు.

# ముగ్గురు జూదరుల అరెస్ట్

రూ.15,030 నగదు,

3 సెల్ ఫోన్లు, 1 బైక్ స్వాధీనం

వాస్తవం ,హుస్నాబాద్ :

జూదం ఆడుతున్నారనే పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం పేకాట స్థావరంపై హుస్నాబాద్ పోలీసులు దాడులు నిర్వహించారు. హుస్నాబాద్ మండలంలోని జిల్లెల్ల గడ్డ గ్రామ శివారులో జూదం ఆడుతున్న పొన్నబోయిన శ్రీనివాస్, బదనాపురం అనిల్, గొర్ల వినోద్ అనే పేరు గల ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా వీరి వద్ద నుండి రూ.15,030 నగదు తో పాటు 3 సెల్ ఫోన్లు, 1 బైకులు స్వాధీనపరుచుకుని సీజ్ చేసినట్లు హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి వెల్లడించారు. నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని, ఏదైనా అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లయితే వెంటనే 8712667352 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

# ద్రోణ స్కూల్ ఆధ్వర్యంలో హనుమాన్ భక్తులకు ప్లేట్ల పంపిణీ



వాస్తవం : లక్ష్మణ చందా

పర్యావరణంలో భాగంగా ద్రోణ స్కూల్ మేనేజ్మెంట్ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు లక్ష్మణ చందా గ్రామంలోని హనుమాన్ మాల ధారణ స్వాములకు మధ్యాహ్న భిక్ష కు పేపర్ ప్లేట్లు వాడకుండా దానికి బదులు108 స్టీల్ ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి మాల ధారణ స్వాములందరూ ఆనందిస్తూ హర్షం వ్యక్త పరచడం జరిగింది.

# భక్తిశ్రద్ధలతో జోగినాధుని రథ శిఖరస్థాపన



వాస్తవం : అందోల్

జోగిపేట జోగినాధుని జాతరలో భాగంగా బుధవారం నాడు రథానికి రత శిఖర స్థాపన చేశారు. జోగినాధుని గుటపై ఉన్న జోగినాథ్ ఆలయంలో నుండి శిఖరాన్ని ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపుగా భక్తి శ్రద్ధలతో తీసుకొచ్చారు. రథానికి ప్రత్యేక పూజలు చేసి శిఖర స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జోగినాథ్ రథోత్సవ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, రామా గౌడ్, ప్రేమ్ కుమార్ పట్లోళ్ల ప్రవీణ్ గూడెం మల్లయ్య తుపాకుల సునీల్,చాపల వెంకన్న నర్ర నాగేష్, కొషికే రాజశేఖర్, పిట్ల లక్ష్మణ్ ,నర్సింలు, రవి అప్ప, పాండు, అల్లే శ్రీకాంత్, గుర్రపు కృష్ణ సురోత్తంరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాలిడేషన్ చట్టం 2025 రద్దు కొరకు పెన్షనర్స్ ఆర్డీవోకు వినతి



వాస్తవం : అందోల్

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాలిడేషన్ చట్టం ను వ్యతిరేకిస్తూ టీఎస్ జిఆర్ఈఏ పెన్షనర్ల సంఘాము అందోల్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు బి ప్రేమ్ కుమార్ ,ఎం మనోహర్ ప్రసాద్ కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు జోగిపేట అందోల్ మండల్ శాఖ పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. ఈ క్రమంలో ప్రధాన మంత్రి కి రెవెన్యూ డివిజనల్ అధికారికి ఆర్డీవో ద్వారా వినతిపత్రము అంద చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా పెన్షనర్ల మధ్య 'పాత', 'కొత్త' అనే వ్యత్యాసాలను చూపే అధికారం ప్రభుత్వానికి లభిస్తుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో వచ్చే పే కమిషన్ల ప్రయోజనాలను నిలిపివేసే అవకాశం ఉందని, ఇది సుమారు 65 లక్షల మంది పెన్షనర్ల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు మార్చి 25, 2026న దేశవ్యాప్తంగా "బ్లాక్ డే"గా పాటిస్తూ నిరసనలు నిర్వహించాలని నిర్ణయించినందున అందోల్ జోగిపేట లో బ్లాక్ డే పాటించడం జరిగిందన్నారు. పెన్షనర్ల సంఘాల నేతలు స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆర్డీవో కార్యాలయంలో కలిసి వారికి వినతిపత్రము సమర్పించారు. చట్టంలోని సవరణలను వెంటనే రద్దు చేయాలని పెన్షన్ హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శంకరప్ప, రాధాకృష్ణ గౌడ్,రాజయ్య, వీరేశం, సదశివ గౌడ్, హీరాలాల్, పాండురంగం, అంజయ్య, వెంకటేశం, మానయ్య, మనోహర్ రెడ్డి, అప్పారావు, నాగారత్నం గౌడ్ , సత్యనారాయణ, శంకర్, పురషోత్తం, నర్సిములు అధిక సంఖ్యలో ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# రూ.40.31 కోట్ల బడ్జెట్‌కు గజ్వేల్ మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

**చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం**

**2026--27 ఆర్థిక సంవత్సరానికి ఆదాయం వ్యయం అంచనాల ప్రవేశపెట్టింపు**

**పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ**




వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌కు మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ అధ్యక్షతన, కమిషనర్ ఆర్. వెంకట గోపాల్ పర్యవేక్షణలో మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ విమల రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయం, వ్యయం అంచనాలను సభ ముందుంచారు. 2026, 27 ఆర్థిక సంవత్సరానికి రూ.40.31 కోట్ల అంచనా ఆదాయం, రూ.39.88 కోట్ల అంచనా వ్యయంతో బడ్జెట్ రూపొందించినట్లు వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరం 2025, 26లో రూ.49.63 లక్షల మిగులు నమోదు అయినట్లు వివరించారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశానికి ఎక్స్‌ఆఫీషియో సభ్యుడిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి హాజరై, పట్టణ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ బడ్జెట్ నిధులను పట్టణంలోని మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పచ్చదనం పెంపు వంటి ప్రజా ప్రయోజన పనులకు ప్రాధాన్యత క్రమంలో వినియోగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పద్మబాయి నర్సింగరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, విభాగాధిపతులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రయాణికుల రక్షణే మా ప్రథమ కర్తవ్యం

**పెట్రోలింగ్ బృందాలతో బెల్లంపల్లి ఏసీపి ముఖాముఖి**

**మందమర్రిలో ఎన్.హెచ్.ఏ.ఐ సిబ్బందికి దిశానిర్దేశం**



వాస్తవం : మందమర్రి

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో..రహదారి భద్రతే లక్ష్యంగా.. చేపట్టిన '(అరైవ్ - అలైవ్)' ప్రచార కార్యక్రమంలో భాగంగా.. బుధవారం మందమర్రిలో (ఎన్.హెచ్.ఏ.ఐ) పెట్రోలింగ్ బృందాలతో.. బెల్లంపల్లి ఏసీపీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా.. ఏసీపీ మాట్లాడుతూ.. జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణలో పెట్రోలింగ్ పార్టీల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో సిబ్బందికి ఉండాల్సిన బాధ్యతలు, క్షేత్రస్థాయిలో వారు అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.ముఖ్య అంశాలు: విధుల స్పష్టత: ప్రమాదాలు సంభవించిన వెంటనే స్పందించడం, క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రికి తరలించడం వంటి అంశాలపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించారు.ప్రమాద నివారణ చర్యలు:రహదారిపై నిలిచిపోయిన వాహనాల వల్ల ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అప్రమత్తత:రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేయాలని, వేగ పరిమితి మించి ప్రయాణం చేస్తున్న వాహనదారులను గుర్తించి హెచ్చరించాలని ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో.. మందమర్రి పట్టణ సీఐ ఎస్ఐ , కాసిపేట్ ఎస్ఐ , ఎన్.హెచ్.ఏ.ఐ సిబ్బంది, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రయాణికుల ప్రాణాలను కాపాడటమే ప్రథమ కర్తవ్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఏసీపీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# నిలువెత్తు నిదర్శనమైన కరపత్రం ఆవిష్కరణ



వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన తెలంగాణ తొలి ఉద్యమ కళాకారుడు సిలుముల జయవర్ధన్ పై ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి చెందిన రచయిత వారవేణి పరుశరాం రూపొందించిన "సేవ భావానికి నిదర్శనం సిలుముల జరవర్ధన్"కరపత్రాన్ని సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మంజీరా రచయితల సంఘంలో తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు పొందిన నందిని ఫిదారెడ్డి ఆవిష్కరించారు.ఒక ఉద్యమ కళాకారుడు తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్రలను సమాజంలో చేసిన సేవా కార్యక్రమాలను వారవనేని పరుశరాం కరపత్రం రూపంలో వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థి జీవితం పూర్తి చేసి తెలంగాణ ఉద్యమంలోకి అడుగుపెట్టి, తెలంగాణ పునర్నిర్మాణంలో జయవర్ధన్ చేసిన కార్యక్రమాలు, పనులు ఆదర్శం, అభినందనీయం, సమాజ స్ఫూర్తి కి ఉపయోగమని కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత నందిని ఫిదారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా నందిని ఫిదా రెడ్డి ని జయవర్ధన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కె రంగాచారి, సిలుముల జయవర్ధన్, పల్లె ఎల్లయ్య, సిద్ధాంతి యాదగిరి, తదితర కవులు, రచయితలు పాల్గొన్నారు.

# కోల స్నేహకు శివంగి ఉత్తమ ఆత్మీయ పురస్కారం




వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరేళ్ళ గ్రామానికి చెందిన కోల స్నేహకు పీపుల్స్ మీడియా పాయింట్ వారి శివంగి ఆత్మీయ పురస్కారం ఉత్తమ జానపద రచయిత,గాయనికి హైదరాబాదులోనీ రవీంద్ర భారతి లో అందించడం జరిగింది.చిన్నప్పటినుండి పాటలంటే ప్రాణంగా ముందడుగు వేసి వందకు పైగా పాటలు రాసి పాడి జానపద గేయాలతో రాణిస్తున్న కోల స్నేహ రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం , నేరేళ్ళ వాస్తవ్యురాలు అల్లిబిల్లి సోకులాడి సిట్టమ్మి పాటతో ప్రజల మనసులు గెలుచుకొని తల్లి తండ్రులు విజయ మల్లేశం, భర్త వినయ్ కుమార్, అత్త మామలు,తన సోదరుడు ఇచ్చోడ శేఖర్ సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పీపుల్స్ మీడియా పాయింట్ వారి శివంగి ఆత్మీయ పురస్కారం ఉత్తమ జానపద రచయిత,గా యనిగా రవీంద్ర భారతి హైదరాబాదులో అందుకోవడం జరిగింది.తన విజయానికి తల్లి తండ్రులు విజయ మల్లేశం,భర్తవినయ్ కుమార్,సోదరుడు ఇచ్చోడ శేఖర్ అని తెలియజేసింది.



# బయట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు.. లోపల గొర్లు, బర్లు

**మా ఊరిలో కట్టిన ఇండ్లు మాకే**
**ఇవ్వాలంటూ స్థానికుల మొండి వాదన**
**గతంలో ప్రభుత్వ ఇండ్లస్థలాలు పొందినవాళ్లు**
**సైతం ఇండ్ల కొరకుపోటీ**
**అర్హులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని**
**వేడుకుంటున్న ప్రజలు**



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డు అనంతారం గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో నిర్మించ తలపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అసంపూర్తిగా మిగిలినప్పటికి స్థానికులు ముందుగానే ఆక్రమణలు చేసి నివాసముంటున్న పరిస్థితి. అయితే మనుషులకు బదులుగా మూగజీవాలు అనగా బర్లు, గొర్లు, వాహనాల పార్కింగ్ కొరకు, గడ్డివాములు నిల్వ చేసుకునే గోదాంలుగా మార్చేశారు. ప్రజాధనంతో కట్టిన ఇండ్లలో ప్రజలు ఉండాలే తప్ప పశువులను ఎందుకు కట్టేస్తారని గొడవలు జరుగుతున్న పరిస్థితి. అంతేకాకుండా నాకు, నా తమ్మునికి, అమ్మనాన్నలకు అంటూ ఒక్కొక్కరు మూడు నాలుగిండ్లు ఆక్రమణ చేసిన పరిస్థితి చూడవచ్చును. కనీసం పూర్తయిన ఇండ్లు కూడా ప్రజలకు కేటాయించకపోవడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయి. గ్రామస్తులు కొంతమంది అసంపూర్తిగా ఉన్న ఇండ్లను ఆక్రమించుకుని సొంత ఇండ్లు అన్నట్లుగా భావించి స్వంత పైసలు ఖర్చు చేసి నిర్మాణం పూర్తిచేసుకుని నివాసముంటున్నారు. అంతేకాకుండా కొంతమంది గతంలో తిరుమలగిరి టౌన్ లో సుందరయ్య కాలనీ ద్వారా ప్రభుత్వ ఇండ్ల స్థలాలు పొందికూడా మాకు ఇండ్లు కావాలంటూ రావడం పట్ల స్థానికుల్లో ఘర్షణ వాతావరణం నెలకొన్నది. ఇదిలాఉండగా.!మండలంలోని పలు గ్రామాలకు చెందిన నిరుపేదలు నెలరోజుల నుండి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మాకు ఇవ్వాలంటూ అక్రమంగా నివాసముంటున్న పరిస్థితి. బర్ల ను, గొర్లని, గడ్డివాములను ఖాళీ చేస్తే మేము శుభ్రం చేసుకుని ఉంటామని కొంతమంది నిరుపేదలు స్థానికుల కాళ్లు పట్టుకొని వేడుకుంటున్నారు. ఈ పరిస్థితి యావత్తు తెలంగాణ రాష్ట వ్యాప్తంగా వేలాది డబుల్ బెడ్రూమ్ ఇళ్లు మౌలిక వసతులు లేకపోవడం మరియు అసంపూర్తి నిర్మాణ పనుల వల్ల నిరుపయోగంగా మారాయన్నది వాస్తవం. ఇల్లులు ఆక్రమించుకున్న వారిలో భూస్వాములు, పెద్దపెద్ద బంగ్లాలు ఉన్నవారుకూడా ప్రస్తుతం అక్రమణలో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులు, ఉగాది పురస్కారం గ్రహీతకి సన్మానం



వాస్తవం : సిరిసిల్ల

బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్లలో బుధవారం ఉత్తమ ఉపాధ్యాయులు,ఉగాది పురస్కారం పొందిన విక్కుర్తి లక్ష్మీనారాయణ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ ....తెలంగాణ సాహితీ కళా సమితి హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ కి అవార్డు ఇవ్వడం జరిగిందని, లక్ష్మీనారాయణ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున విద్యార్థులను చైతన్యం చేస్తూ విధి నిర్వహణలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. లక్ష్మీనారాయణ కి అవార్డు ఇవ్వడం పట్ల బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా బాధ్యులు హర్ష వ్యక్తం చేశారు.ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు తాటికొండ కృష్ణహరి, పులి రాంగోపాల్ గౌడ్ లను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# బీఎల్వోలు బాధ్యతగా వ్యవహరించాలి

వాస్తవం:దౌల్తాబాద్

ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించడంలో బూత్ లెవల్ వాలంటీర్లు (బీఎల్వోలు) కీలక పాత్ర పోషించాలని దౌల్తాబాద్, రాయపోల్ తహసిల్దారులు చంద్రశేఖర రావు, కృష్ణమోహన్ పేర్కొన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట రైతు వేదికలో దౌల్తాబాద్ రాయపోల్ మండలాల బి ఎల్ ఓ లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, వివరాల మార్పులు, తొలగింపులు వంటి అంశాల్లో బీఎల్వోలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో ప్రతి ఓటరు వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు.ఎ



లాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా నియమ నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో బీఎల్వోలు పని చేయాలన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడంలో పాత్ర ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారులు, అర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సర్దార్ నగర్ జిల్లా కోర్టు సముదాయంలో బుధవారం చలివేంద్రం ప్రారంభించారు. వేసవికాలంలో కక్షిదారుల దాహార్తి తీర్చేందుకు ఇంటిగ్రేటెడ్ నెట్ వర్క్ ఫర్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో సమకూర్చిన చలివేంద్రాన్ని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఇన్ఫోసేమ్ అధ్యక్షులు మహేష్ , బోర్డు మెంబెర్స్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగం బలపడితే.. పేదోడు బాగుపడతాడు

## విద్యారంగ బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : కాసిపేట్

మంచిర్యాల జిల్లాలోని కాసిపేట్ మండలం అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల సందర్శనలో భాగంగా..విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ..ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సౌకర్యాలను కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక



శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులు, అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 8వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ.. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో పారిశుధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ, నివాస ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, రహదారులు, మురుగు కాలువలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. లబ్ధిదారులు తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని, ఆ దిశగా అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం లంబడితండ (కె) గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పారిశుద్ధ్య నిర్వహణ, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పెద్దనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామంలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాలిడేషన్ యాక్ట్ రద్దు చేయాలి :పెన్షనర్ల డిమాండ్




**జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన**

**నల్ల బ్యాడ్జీలతో బ్లాక్ డే పాటించిన రిటైర్డ్ ఉద్యోగులు**

**కలెక్టర్ ద్వారా ప్రధానికి మెమోరాండం పంపిణీ**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

వాలిడేషన్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేసి పెన్షనర్లకు న్యాయం చేయాలి అని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాలిడేషన్ యాక్ట్‌కు వ్యతిరేకంగా మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి బ్లాక్ డేగా పాటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జైన సత్యం మాట్లాడుతూ దాదాపు మూడు దశాబ్దాల పాటు ప్రభుత్వానికి సేవలు అందించిన ఉద్యోగులకు పెన్షన్ జీవనాధారమని అన్నారు. అయితే వాలిడేషన్ యాక్ట్ ద్వారా పెన్షన్ పెరుగుదలను నిలిపివేయడం వల్ల పెన్షనర్లు మానసికంగా కృంగిపోతూ ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పెన్షనర్ల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేసి, వారికి భరోసా కల్పించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా దేశ ప్రధానమంత్రికి మెమోరాండం పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు స్వర్గం రాజేశం, జానకిరాములు, గోపాల్, రాఘవరెడ్డి, మండల నాయకులు ఎల్లారెడ్డి, గోపాల్ రెడ్డి, లక్ష్మయ్య , రాజిరెడ్డి, మల్లారెడ్డి, జ్ఞానేశ్వర్, తిరుపతి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 12 వ వార్డ్ కౌన్సిలర్ నరసింహారెడ్డికి ఘన సన్మానం



**ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది**

**ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా ఇటీవల ఎన్నికైన మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డికి మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పాలకవర్గం ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాట్లాడుతూ రైతు సంక్షేమం ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ ప్రజల మెప్పు పొందుతున్న కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలుపుతూ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి కౌన్సిలర్ గా అపూర్వ విజయం సాధించిన సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ జాన్ వెస్లీ, మార్కెట్ కమిటి పాలక వర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో అనుభవ వైద్యుల అధ్యక్ష ఎన్నిక



**ఆర్ఎంపి ,పిఎంపిల అధ్యక్షుడిగా**

**గోనె గోవర్ధన్ ఏకగ్రీవ ఎన్నిక**

**వాస్తవం : మందమర్రి**

మందమర్రి పట్టణంలోని దొరల బంగ్లా ఏరియాలోని మండల, పట్టణ ఆర్ఎంపి సంఘం భవనంలో బుధవారం రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. సభ్యులందరూ అధ్యక్షునిగా గోనె గోవర్ధన్ ను ,ప్రధాన కార్యదర్శిగా అద్దూరి సాంబమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వారికి ధ్రువ పత్రాలను అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా.. పనిచేస్తున్న ఆర్ఎంపి ,పిఎంపి ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, 24 గంటలు వారికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అధ్యక్షునిగా ఎన్నుకొని బాధ్యతను పెంచారని సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. ఆర్ఎంపి, పిఎంపిలు కట్ల శ్రీనివాస్. చింతల పోశం. మంద తిరుమల్ రెడ్డి. గాజుల శంకర్. ఏ .లక్ష్మణ్. గోనె సత్యం ,శ్రీనివాస్. రాజు ,దాము గోనే శ్రీనివాస్. విజయ్ శర్మ ,మతిన్ ఖాన్, కాన్సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారడి .... అవాస్తవ బడ్జెట్



**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

**వాస్తవం : హుస్నాబాద్**

అంకెలతో ప్రజలను మభ్యపెట్టి, అవాస్తవ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం బోగస్ బడ్జెట్ అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ విమర్శించారు. బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్‌ను "బోగస్ బడ్జెట్" గా అభివర్ణిస్తూ, ప్రభుత్వం అంకెలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని, ఇది వాస్తవాలకు దూరంగా ఉన్న "అవాస్తవ బడ్జెట్" అని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు బడ్జెట్‌లో సరైన నిధుల కేటాయింపులు లేవని, కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాల అమలుపై స్పష్టత లేదని, బడ్జెట్ ప్రసంగంలో వీటి గురించి సరైన ప్రకటన లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండు ఏళ్లలోనే భారీగా అప్పులు చేసిందని, ఇది రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షనర్లు, సింగరేణి కార్మికులు, మహిళలు, సంక్షేమ రంగాలకు ఈ బడ్జెట్ వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు. రాష్ట్ర పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో హామీలు ప్రజలకు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఆనాడు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. 420 హామీలు ఇచ్చి కేవలం నామమాత్రంగా కూడా ఒకటి రెండు అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రానికి దిక్సూచిగా ఉండాల్సిన ముఖ్యమంత్రి ఇష్టారాజ్యంగా మాట్లాడుతూ రాష్ట్ర పరువును బజారుకుడిస్తున్నారని, ఒకవైపు రాష్ట్రాన్ని దివాలా తీసింది అని పేర్కొంటూ, జాతీయస్థాయిలో రాష్ట్ర పరువు తీస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి తీరు కారణంగా రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిందని, రైతులకు మళ్లీ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, యూరియా బస్తాల కోసం క్యూ లైన్ లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రికి పరిపాలన తెలియడం లేదని, ప్రజలకు, రైతులకు, యువతకు, విద్యార్థులకు భరోసా ఇవ్వలేకపోతున్నారని చెప్పారు. గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి కనిపిస్తోంది కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అప్పులు తప్ప చేసిందేమీ లేదని మండిపడ్డారు. బడ్జెట్లో బడుగు బలహీన వర్గాలను విద్యారంగాన్ని తీవ్రంగా విస్మరించారని తెలిపారు.

# ఈ సేవ కేంద్రం వేములవాడలో ఏర్పాటు చేయాలి



**జిల్లా సిపిఎం పార్టీ కమిటీ**

**సభ్యులు గురుజాల శ్రీధర్**

**వాస్తవం : వేములవాడ రూరల్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా కేంద్రం అభివృద్ధి చెందుతున్న సందర్భంలో ప్రజలకు సేవలు అందించడంలో ఈ సేవ లో ఆన్ లైన్ విభాగం ఎంతో కీలకంగా మారుతున్న సందర్భంలో గవర్నమెంట్ కు సంబంధించిన ఈ సేవ కేంద్రం కేవలం సిరిసిల్ల పట్టణానికి పరిమితం అవడంతో వేములవాడ డివిజన్ ప్రజలకు టాక్సీలు, ఇతర విభాగాలకు సంబంధించి అనేక సేవలు ఆన్ లైన్ ద్వారానే ఉపయోగించుకునేందుకు భారంగా పరిస్థితి ఉంటుందని, వేములవాడ డివిజన్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రతి ఆన్ లైన్ సేవలకు సిరిసిల్ల పట్టణానికి వెళ్లడమే పరిస్థితి ఉందని, వేములవాడలో ఈ సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గురజాల శ్రీధర్ కోరారు. వేములవాడ, సిరిసిల్ల ప్రైవేట్ మీసేవ కేంద్రాలు అడ్డుఅదుపు లేకుండా వినియోగదారులపై విపరీతమైన చార్జీలు వసూలు చేస్తున్నారని, మీ సేవ కేంద్రాలపై అధికారుల నియంత్రణ లేకపోవడం వల్ల వినియోగదారులపై విపరీతమైన భారం మోపుతున్నారని, ప్రజలకు అనుకూలమైన ఈ సేవ వేములవాడ లో కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారి యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన స్పందించి ఏర్పాటు చేయాలని కోరారు.

# పెన్షన్ వాలిడేషన్ చట్టం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం

## వెంటనే ఉపసంహరించాలి

వాస్తవం : శంకరపట్నం

కేంద్ర ప్రభుత్వం 25 మార్చి 2025 న దొడ్డి దారిన పార్లమెంటులో పెన్షన్ వాలిడేషన్ బిల్లును ప్రవేశపెట్టి చట్టం చేయడం జరిగింది. ఈ చట్టం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లక్షలాదిమంది పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాలు కోత విధించడానికి సమయాత్తమవుతున్నది. ఈ చట్టం వల్ల పెన్షనర్లకు కష్టాలు తప్పేలా లేవు.పెన్షనర్లను 1.1.2026 అంటే ముందు రిటైర్ అయిన వారు,1.1.2026 తర్వాత రిటైర్ అయిన వారిగా రెండు వర్గాలుగా విభజించి వేతన సవరణ సంఘం సిఫారసుల మేరకు ప్రయోజనాలు కల్పిస్తామని చెప్పడం అనుమానాలకు తావిస్తోంది. 1.1.2026 కంటే ముందు పదవీ విరమణ పొందిన వారికి వేతన పెంపుదల, ఆరు నెలలకు ఒకసారి పెంచే కరువు మొత్తం లాంటి ప్రయోజనాలను ఇవ్వకుండా తప్పించుకోవడానికే ఈ చట్టాన్ని తెచ్చారని ఈ చట్టం పెన్షనర్లకు ఆర్థిక నష్టం కల్పించేగా విధంగా ఉన్నదని దానిని నిరసిస్తూ బుధవారం దేశవ్యాప్తంగా పెన్షనర్లందరూ నల్ల బ్యాడ్జీల ద్వారా నిరసన తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ ఉస్మాన్ పాషా, జాలి మహేందర్ రెడ్డిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ చట్టం పెన్షనర్లకు గుదిబండలా ఉన్నదని, ఉద్యోగులు పదవీ విరమణ పొందిన తర్వాత ఇచ్చే పెన్షన్, ఆర్థిక ప్రయోజనాలు బిక్ష కాదు అది వారి హక్కుని 1952లో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఒక తీర్పులో స్పష్టం చేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. ధరల సూచిక ఆధారంగా






కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలువేతన సవరణలు చేయాలని పేర్కొన్నారు. పెన్షనర్లకు ఆర్థిక నష్టం కలిగించే ఈచట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.వి మనోహర్ కుమార్ గౌడ్, కరీంనగర్ జిల్లా శాఖ ఫైనాన్స్ సెక్రటరీ పొలాస రామచంద్రం, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పెరుక నాగమోహన్, జిల్లా బాధ్యులు.ఎస్ శంకర స్వామి,కర్ర రాజిరెడ్డి ఖాజాశంషుద్దీన్, కే.వెంకటరమణ, గుర్రం రామస్వామి, వీరేశం, కిష్టయ్య, రమేష్ సీనియర్ పెన్షనర్స్, రామచంద్ర రావు, నారాయణ, అసంబీ మహమ్మద్ ఎస్. సత్యనారాయణ, ఉల్లాల సత్యనారాయణ, ఎస్ రఘుపతి, దయాకర్ రెడ్డి, మల్లారెడ్డి పటేల్ సత్యనారాయణ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్‌లో మెళకువలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు



## తిరుమలగిరి ఎస్ఐ వెంకట్ రెడ్డి

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి మండల పరిధిలో అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలతో పాటు డ్రైవింగ్ లో మెలకువలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సమన్వయంతో డ్రగ్స్ నియంత్రించాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో డ్రగ్స్ ను నియంత్రించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.... .డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. 14416 ఆన్ లైన్ ద్వారా రేయింబవళ్ళు టెలీ మానస్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. మానసికంగా ఇబ్బంది పడే వారికి ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు.డ్రగ్స్, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు



నిర్వహించాలని ఆదేశించారు.ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ షాప్ లలో తనిఖీ చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించాలని, డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు.అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్ స్పెక్టర్ లకు సూచించారు.ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్ డిఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ రజిత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఈఓ శరత్ కుమార్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, వ్యవసాయ, డ్రగ్, ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం



వాస్తవం : దౌల్తాబాద్

గ్రామ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని సర్పంచ్ అనురాధ-రమేష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనుల స్థల పరిశీలన సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువలు నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సమస్యలను వెంటనే పరిష్కరించడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు విజయవంతంగా అమలు చేస్తామని, దౌల్తాబాద్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని సర్పంచ్ అనురాధ-రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలకృష్ణ,వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైభవంగా జరగనున్న రాముల వారి కళ్యాణం

## దేవత మూర్తులకు పట్టు వస్త్రాలు సిద్ధం

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలోని రామాలయంలో ఈ నెల 27న శ్రీరామ నవమి వేడుకలు అధ్యాత్మిక వైభవంగా జరుగనున్నాయని గ్రామస్తులు, అర్చకులు తెలిపారు. గ్రామ సర్పంచ్ తో పాటు పాలకవర్గం ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీ సీత రాముల కల్యాణనికి పట్టు వస్త్రాలు అవసరం ఉందని ఆలయ అర్చకులు తెలియజేయడతో రామారావు పల్లి గ్రామానికి చెందిన బోజరాజు పద్మ తమ కుట్టు మిషన్ సహాయంతో శ్రీ రాముడికి, సీతమ్మకి, లక్ష్మణుడికి, ఆంజనేయ స్వామి దేవతా మూర్తులకు పట్టు వస్త్రాలు కుట్టి సిద్ధం చేశారు. పద్మ గత 8 సంవత్సరాలుగా సనుగుల శ్రీ గోవింద రా జుల స్వామి వార్లకు పట్టు వస్త్రాలతో పాటు జోగాపూర్ రా మాలయం దేవత మూర్తులకు పట్టు వస్త్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు.



# పట్టణ ప్రజలు స్వచ్ఛతకు సహకరించాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి

**వాస్తవం : హుస్నాబాద్**



పట్టణ ప్రజలు స్వచ్ఛతకు సహకరించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధ వారం హనుమాన్ ఆలయం వద్ద చెత్త విభజనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ లక్ష్మి మాట్లాడుతూ... చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తగా వేరుచేసి పురపాలక సంఘ వాహనానికి అందించాల ని కోరారు. బహిరంగ ప్రదేశాలలో, డ్రైనేజీ లలో చెత్తను వే యకూడదని, పొడి చెత్తను రీసైకిలింగ్ సెంటర్ కి, తడి చెత్త తో సేంద్రియ ఎరువు తయారుచేసి మొక్కలకు వాడుకోవచ్చ ని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ అవ్వాలని వాడకూడదని,మెప్మా ఆధ్వర్యంలో ఉన్న స్టీల్ బ్యాంకులను వాడుకోవాలని, ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలను, చెత్త వేరు చేయడం వల్ల కలిగే లాభా లను వార్డ్ ప్రజలకు తెలియజేశారు. పట్టణ ప్రజలందరూ స్వ చ్ఛతకు సహకరించాలని, స్వచ్ఛతలో భాగస్వామ్యులై హుస్నా బాద్ పట్టణాన్ని ఆరోగ్యకరమైన పట్టణంగా తయారు చేయాల ని తెలియజేశారు. అనంతరం పురపాలక సంఘ ఆధ్వర్యంలో తయారుచేసిన సేంద్రియ ఎరువును వార్డ్ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ , పర్యావరణాధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్ వార్డ్ ఆర్ పి , బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్,జవాన్ ప్రభాకర్ మరి యు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హరిత విప్లవ పితామహుడు,నోబెల్ శాంతి బహుమతి గ్రహీత నార్మన్ బోర్లాగ్ జయంతి

**వాస్తవం : వేములవాడ**



హరిత విప్లవ పితామహుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీ త నార్మన్ ఎర్నెస్ట్ బోర్లాగ్ 112వ జయంతి సందర్భంగా వే ములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాలలో బుధవారం బోర్లాగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మా ట్లాడుతూ...నార్మన్ ఎర్నెస్ట్ బోర్లాగ్ హరిత విప్లవ పితామహు డు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అని, ప్రపంచవ్యాప్తం గా వందలాది కోట్లమందిని ఆకలి బాధలనుండి, పస్తుల నుండి రక్షించినవాడని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాల ని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో

# ఘనంగా కిడ్స్ ఫెస్ట్ వేడుకలు

### ముఖ్య అతిథులుగా మండల అధికారులు ఎస్ఐ నర్సిరెడ్డి, ఎంఈఓ పరిటాల వెంకటరమణ

**చర్ల : వాస్తవం**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాల యం వ్యవస్థాపకులు డా. డి.ఎన్. కుమార్ మరియు డా. ప్రతిభ కుమా రుడు, స్వర్గీయ రాహుల్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం రాహుల్ విద్యాలయ ప్రాంగణంలోని కళాభవన్ లో 'కిడ్స్ ఫెస్ట్' వేడుకలు అత్యంత వైభ వంగా నిర్వహించారు.. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వర్మ రాజు ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం జరిగింది..?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.ఐ. నర్సిరెడ్డి మరియు మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకట రమణ విచ్చేశారు. ముందుగా స్వర్గీయ రాహుల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనం తరం, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడంలో ఇలాంటి కిడ్స్ ఫెస్ట్ వంటి కార్యక్ర మాలు ఎంతో దోహదపడతాయని, చదువుతో పాటు కళలు, క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని. పిలుపుని చ్చారు. శ్రీరామ పట్టాభిషేక మహోత్స వాన్ని రాహుల్ చిన్నారుల చేత దృశ్య కావ్యంగా చూపించటం జరిగింది. ఈ దృశ్య కావ్యాన్ని అద్భుతంగా అభిన యించిన చిన్నారులు పలువురు నుండి ప్రశంసలు అందుకున్నారు. ఏజెన్సీ ప్రాంతం లో గత 25 సంవత్సరాలు గా విద్యారంగం లో సేవలు అందిస్తున్న . డి.ఎన్. కుమార్ మరియు డా. ప్రతిభ గార్ల ను కార్యక్రమానికి విచ్చేసిన పలువురు అభినందనలు తెలియజేశా రు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు చింతూరి వెంకటరావు,ఎస్ కే .షాజ హాన్, గుమ్మడి భారతి, కొసరాజు శిరీష, హరి చరణ్, పాత్రికేయులు , ఉపాధ్యాయులు ఎం.వి.ఎల్. నరసింహ రావు, గురజాల రామారావు, బోసు బాబు, క్రాంతి కుమార్, ఉస్మాన్, సునీ త, శ్రీధర్ బాబు, ఆనంద్ సునీత, రమ , జ్యోతి ,చైతన్య,ప్రీ ప్రైమరీ ఉపా ధ్యాయులు మీసాల మాధురి , లావణ్య , మౌనిక ,శిరీష గారితో పాటు పాఠ శాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు మరి యు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన ఆటో డ్రైవర్ మృతి

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆ టో డ్రైవర్ చికిత్స పొందుతూ మృతి చెందాడు.బొప్పాపూర్ గ్రామానికి చెందిన బొమ్మని వేణి రవి (36) ఆటో నడు పుతూ జీవనం సాగిస్తున్నాడు. ప్రతిరోజూ ఎల్లారెడ్డిపేటకు పాల కేన్లు తీసుకువచ్చి పరిసర గ్రామాలకు సరఫరా చేస్తుండేవాడు.సోమవారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ సమీపంలో ఆటో అదుపుతప్పి రోడ్డుమధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రవి కిందపడిపోయి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించగా, మె రుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని సన్‌రైస్ ఆసుపత్రికి మార్చారు. అయితే తలకు తగిలిన గాయాలు తీవ్రంగా ఉం డటంతో బుధవారం ఆయన మృతి చెందినట్లు వైద్యులు తె లిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై తెలిపారు.

# శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో చోరీ

**వాస్తవం : వేములవాడ రూరల్**



వేములవాడ మండలం నాగ య్య పల్లి గ్రామంలోని శ్రీ దు బ్బ రాజేశ్వర స్వామి ఆలయం లో దొంగతనం జరిగింది.ఆ లయానికి బుధవారం ఆలయ అర్చకులు వచ్చేసరికి దేవత లకు ఉన్న దాదాపు రెండున్న ర తులాల బంగారాన్ని దొంగ లు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందిం చారు.అందిన సమాచా రం మేరకు వేములవాడ రూరల్ పో లీసులు తరలివచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరా లు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిం చినట్లు పోలీసులను తెలిపారు.

# బాన్సువాడ మున్సిపాలిటీలో తయ్ బజార్ వేలం పాట



**వాస్తవం : బాన్సువాడ**

బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం తయ్ బజా ర్ వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మార్చి నెలలో వేలంపాటను నిర్వహించగా మేకలు గొర్రెలు, రోజువారి సంతతో పాటు వా రాంతపు సంతకు వేలంపాటను నిర్వహించారు. మేకలు గొ ర్రెల సంతను గత సంవత్సరం 46 లక్షల ఇరవై ఆరు వేలు పలుకగా ఈ సంవత్సరం 48 లక్షల పదివేలకు ఖదీర్ పాషా వేలంపాడి దక్కించుకున్నారు. అలాగే వారాంతపు సంతను గత సంవత్సరం 12 లక్షల 31 వేలు పలకగా ఈసారి 12 లక్షల 51 వేలకు రాజేష్ వేలంపాటను పాడి దక్కించుకున్నారు. రోజువారి సంతను గత సంవత్సరం తొమ్మిది లక్షల 201 ఈసారి తొమ్మిది లక్షల పదివేలకు ప్రీతం రెడ్డి దక్కించుకోగా పశువుల సంతను గత సంవత్సరం 20000 పలకగా ఈ సంవత్సరం 21000 వాడి ప్రీతం రెడ్డి మరోసారి దక్కించుకు న్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పశువులు మేకలు రోజువారి వారాంతపు సంతను వేలంపాట నిర్వహించగా ఆసక్తిగలవారు వేలంపాటలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాసుల విజయ వైస్ చైర్పర్సన్ రేష్మ బేగం కమిషనర్ సి ఆర్ రాజు కౌన్సిలర్లు నాయకులు కాసుల రోహిత్ హకీం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వాస్తవం



రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఫిరాయింపుదారులతో నింపేశారని, పార్టీని పూర్తిగా భ్రష్టుపట్టిస్తున్నారని మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ సిద్ధాంతాలకు విరుద్ధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన పెట్టుబడిదారీవర్గం వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పార్టీలో అవమానించి, బాధించి బయటకు పంపిస్తున్న రేవంత్‌రెడ్డిపైనే తన పోరాటం సాగుతుందని స్పష్టంచేశారు. ఎంతమందిని తొక్కుతావో చూస్తానని సీఎంకు సవాల్ విసిరారు. ఏడు పదుల వయసులో కొందరు స్వార్థపరుల వల్ల తాను మరోసారి పోరాటం మొదలు పెట్టాల్సిన పరిస్థితి నెలకొన్నదని, ఇది జీవితంలో తన ఆఖరి పోరాటమని చెప్పారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్‌లో బుధవారం వేలాదిమంది కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఏఐసీసీ సభ్యత్వానికి జీవన్‌రెడ్డి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాజీ మంత్రి తీవ్ర ఆవేదనతో భావోద్వేగానికి లోనవుతూ గంటన్నరపాటు ప్రసంగించారు. 'బీఆర్‌ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను అదే పార్టీలో ఉండగానే, సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేయించడం, ఆయన సభ్యత్వం పై చర్యలు లేకపోవడం ఏ విధమైన నీతి? పోచారం శ్రీనివాసరెడ్డి అనే వలసవాదికి ప్రభుత్వ సలహాదారు పదవి ఇస్తావా? ఆయన ఇచ్చిన సలహాలేంది? అందలం ఎందుకు? వేం నరేందర్‌రెడ్డి ఎవరు? ఆ యన పార్టీకి చేసిన సేవ ఏమిటి? ఆయనకు క్యాబినెట్ హోదా పదవి, రాజ్యసభ సభ్యత్వం అవసరమా?' అని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. పార్టీ మార్చి వచ్చిన వలసదారులను నెత్తిలో పెట్టుకొని పదేండ్లపాటు అష్టకష్టాలు పడుతూ, పోరాటం చేసిన నిజమైన నాయకులు, కార్యకర్తల గోసపోసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చేవెళ్ల టికెట్ సునీతా మహేందర్‌రెడ్డికి ప్రకటించి, ఆ తరువాత బీఆర్‌ఎస్ నుంచి రంజిత్‌రెడ్డిని తెచ్చి ఇచ్చారని, అ క్కడ ఓటమికి



సీఎం రేవంత్ కారణమని దుయ్యబట్టారు. దీని ప్రభావం వల్లే సికింద్రాబాద్, మహబూబ్‌నగర్‌ల్లోనూ కాంగ్రెస్ ఓటమి పాలైందని ఆరోపించారు.

# ఎంతమందిని తొక్కుతవ్?

## సీఎం రేవంత్‌పై జీవన్ రెడ్డి ధ్వజం

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజీనామా నిర్ణయం హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు, వ్యవహారశైలిపై ఎన్నడూ లేనంతగా నిప్పులు చెరిగారు. 'ఆత్మ గౌరవం లేని చోట ఉండలేను' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.





- వేం నరేందర్ రెడ్డి ఎవరు?
- ఆయన పార్టీకి చేసిన సేవ ఏంటి?
- రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం సరియైనదేనా?
- అడుగులకు మడుగులొత్తేవారికే పదవులా?
- బతకొచ్చిన పోచారానికి సలహాదారు పదవా?
- 20 నెలల కాలంలో ఆయన ఇచ్చిన సలహాలేంటి?
- ఫిరాయింపులను ప్రోత్సహించవద్దని చెప్పినా వినలేదు
- ఎంపీగా దానం నాగేందర్ పోటీ తప్పుడు నిర్ణయం
- సీఎం రేవంత్ నిర్ణయాలతో పార్టీకి అప్రతిష్ఠ
- అవమానాలు భరించుకుంటూ పార్టీలో ఉండాలా?

వచ్చే ఎన్నికల్లో గెలిచేది మేమే..నేనే సీఎం ఎవడు అడ్డొస్తాడో చూస్తా..తొక్కుతా...చీరుతా..ఇదే నా సవాల్ అంటూ చెలరేగిపోవడం వెనక మర్మం పక్క పార్టీలను ఉద్దేశించి కాదు.పార్టీకి పూర్తి మెజార్టీ వస్తే ఎవరు సీఎం అయితే పక్క పార్టీలు ఎందుకు అడ్డుకుంటాయి? వాటికి ఏం అవసరం? అయితే సీఎం పదవికి అడ్డొస్తే తొక్కుతా అనే పద ప్రయోగం వెనక స్వంత పార్టీ సీనియర్ నేతలని ఉద్దేశించి చేసినవే.ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు.



కె.ఆర్ ఉన్నమాట

- రేవంత్ రెడ్డి వలసవాదంపై మొదలైన అసలైన ప్రకంపన
- సూటీగా చీల్చిచెండాడిన జీవన్
- సహేతుకమైన ప్రశ్నలకు సమాధానం దొరుకునా?
- ప్రతి విమర్శలతో ఎదురుదాడా?

బతుకు దెరువు కోసం వచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి సలహాదారు పదవి ఇస్తారా? ఇంకా ఎంత కాలం అవమానాలు? కాంగ్రెస్ పార్టీలో ఎవరూ ఎదగొద్దని రేవంత్ ఇదంతా చేస్తున్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం నడిచే నన్ను అణగదొక్కుతారా? అసలు ఎవరీ వేం నరేందర్ రెడ్డి?. సీనియర్ నేత చిన్నారెడ్డిని ఆత్మహత్య చేసుకునే స్థాయికి దిగ జార్చారు. నిజానికి నేను పీసీసీ చీఫ్ కావాల్సింది.. కానీ, రేవంత్ కుటిల రాజకీయాలు చేసి సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చక్రం తిప్పారు.

..............................

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజీనామా నిర్ణయం హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు, వ్యవహారశైలిపై ఎన్నడూ లేనంతగా నిప్పులు చెరిగారు. 'ఆత్మ గౌరవం లేని చోట ఉండలేను' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. 'నేను గతంలోనే చంద్రబాబు, కేసీఆర్ వంటి ఉద్దండులతో కొట్లాడిన. ఇప్పుడు రేవంత్ రెడ్డితో కొట్లాడటం నాకు కొత్తేమీ కాదు. రేవంత్ రెడ్డి అడుగులకు మడుగులు ఒత్తే వాడివి నేను కాదు. చంద్రబాబు, కేసీఆర్‌పై పోరాటం చేసిన నేను.. ఇక నుంచి రేవంత్ రెడ్డిపై పోరాటం చేస్తా. బతుకు దెరువు కోసం వచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి సలహాదారు పదవి ఇస్తారా? ఇంకా ఎంత కాలం అవమానాలు? కాంగ్రెస్ పార్టీలో ఎవరూ ఎదగొద్దని రేవంత్ ఇదంతా చేస్తున్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం నడిచే నన్ను అణగదొక్కుతారా? అసలు ఎవరీ వేం నరేందర్ రెడ్డి?. సీనియర్ నేత చిన్నారెడ్డిని ఆత్మహత్య చేసుకునే స్థాయికి దిగ జార్చారు. నిజానికి నేను పీసీసీ చీఫ్ కావాల్సింది.. కానీ, రేవంత్ కుటిల రాజకీయాలు చేసి సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చక్రం తిప్పారు. సొంత నియోజకవర్గంలో హక్కుల కోసం కూడా కొట్లాడాల్సిన దుస్థితి ఏర్పడింది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.'నా అనుచరుడు గంగారెడ్డిని చంపినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఫోన్ చేసి పరామర్శించలేదు. కార్యకర్తలకు రక్షణ లేనప్పుడు, కనీస గౌరవం లేనప్పుడు పార్టీలో ఉండటం ఎందుకు. పార్టీలో నా ప్రాధాన్యతను పూర్తిగా తగ్గించారు. గతంలో హైకమాండ్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారు. నేను సిఫార్సు చేసిన నామినేటెడ్ పదవులను కావాలనే పెండింగ్‌లో పెట్టారు. అధిష్ఠానం పెద్దలు కె.సి.వేణుగోపాల్ ఇచ్చిన హామీలను సైతం పక్కన పెట్టిన తర్వాత ఇక పార్టీలో కొనసాగాల్సిన అవసరం ఏముంది?. గాంధీ భవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యేలకు అగ్ర తాంబూలం ఇవ్వడమే కాకుండా, వాళ్లకు సీట్లు కూడా కేటాయించారు. దానం నాగేందర్‌ను ఎమ్మెల్యేగా పదవికి రాజీనామా చేయించి, ఆ తర్వాత ఎంపీగా పోటీ చేయిస్తే సరిపోయేది. అలా చేయకుండా పార్టీ ప్రతిష్టను దిగ జార్చారు' అని అన్నారు.ఫిరాయింపులు మంచిది కాదని చెప్పినా వినిపించుకోలేదని.. జగిత్యాలలో ఎమ్మెల్యేను పార్టీలోకి తీసుకోవద్దని చెప్పినా వినలేదని వాపోయారు.సికింద్రాబాద్ ఇంటలెక్చువల్ కాని స్టుయెన్సీ.. దానం నాగేందర్‌ను అభ్యర్థిగా పెట్టదలచుకుంటే ఆయనను అసెంబ్లీకి రాజీనామా చేయించి పెడితే అయిపోతుండె కదా. ఒక ఎమ్మెల్యే ఒక రాజకీయ పార్టీ గుర్తుతో పోటీ చేసి రాజీనామా చేయకుండా అదే గుర్తింపుతో కొనసాగుతూ కాంగ్రెస్ గుర్తుపై ఎంపీగా పోటీ చేయడమనేది దేనికి సంకేతమని ప్రశ్నించారు. అందుకే కాంగ్రెస్ సికింద్రాబాద్ సీటును కోల్పోయింది. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో సీఎం సొంత పార్లమెంట్ మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. చేవెళ్ల ఎంపీ స్థానానికి తొలుత సునీతా మహేందర్ రెడ్డిని అభ్యర్థిగా నిర్ణయించి.. తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుండి రంజిత్ రెడ్డిని తెచ్చి అతనికి ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో సొంత పార్లమెంట్ స్థానం మహబూబ్‌నగర్, చేవెళ్ల, సికింద్రాబాద్ సీట్లు కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందన్నారు. ముఖ్యమంత్రి ఈ పార్టీ నాది.. నాకెవడైనా ఎవడైనా అడ్డమొస్తే తొక్కుతా అని అంటున్నడు.. ఎంతమందిని తొక్కుతవ్ నువ్వు.. అని సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద సీనియర్ నేత,మాజీ మంత్రి జీవన్ రెడ్డి సూటిగా చేసిన విమర్శలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అసలు రేవంత్ వ్యవహారశైలి మీదనే జీవన్‌రెడ్డి పూర్తి స్థాయిలో దాడి చేయడం గమనార్హం.సూటీగా సుత్తిలేకుండా చెప్పదల్చుకున్న విషయాన్ని జీవన్‌రెడ్డి ఎక్కుపెట్టడం గమనార్హం.జీవన్‌రెడ్డి నేడు చేసిన విమర్శలు లక్షలాది మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల మదిలో రగిలిపోతున్న విషయాలే. ఇప్పుడు జీవన్‌రెడ్డి నోటి వెంట నుంచి వచ్చిన ప్రతీ విమర్శ రేవంత్ అండ్ బ్యాచ్ వ్యవహార శైలిని ప్రజల ముంగిట నిలబెట్టేవే అనే భావన రాష్ట్రవ్యాప్తంగా విన్పిస్తోంది. వాస్తవానికి ఎన్నో యేండ్ల చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీకి అనేక మంది సీనియర్ నేతలు,విషయ పరిజ్ఞానం ఉన్న నాయకత్వం ఉన్నా కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సేవచేయకుండానే, కాంగ్రెస్ పార్టీని, సోనియాగాంధీని, కోట్లాదిమంది కాంగ్రెస్ కార్యకర్తల ప్రియతమ నేత అయిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని తీవ్ర పదజాలంతో దూషించిన వ్యక్తి రేవంత్ రెడ్డి అదే కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి అయ్యారు.ఇదంతా ఏదో మాయనో మంత్రమో కానే కాదు.అంతా లాబీయింగ్ పుణ్యమేననే విమర్శలున్నాయి.దీని వెనక ఏపీ సీఎం చంద్రబాబు ఉన్నారనే ప్రచారం ఉంది.అలాగే ఓ సామాజిక వర్గానికి తెలంగాణలో లక్షల కోట్ల ఆస్తులు, పెట్టుబడులున్నాయి.వాటన్నింటికి రక్షణగా ఉండే తమ మనిషి సీఎంగా ఉండాలనే లక్ష్యంతో ఆయా వర్గాలు చేసిన లాబీయింగ్ పుణ్యమే రేవంత్ రెడ్డికి నేటి అత్యున్నత సీఎం పదవి దక్కిందనే ప్రచారం ఉంది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తన మనుషులను అన్ని రంగాల్లో ముందుచూపుగా తనకు అవసర మయ్యే కుర్చీమీద కూర్చుండబెట్టే వ్యూహం ఉంటుంది.ఆ వ్యూహంలో భాగంగానే తెలంగాణ సీఎంగా రేవంత్ అయ్యారనే ప్రచారం ఉంది.ఈ అభిమానంతోనే సీఎం రేవంత్ తెలుగుదేశం పార్టీతోపాటు ఓ సామాజిక వర్గానికి అంటకాగుతున్నారని అంటుంటారు. పిలిచినా పిలవకున్నా ఆ సామాజిక వర్గం వేడుకలకు హాజరై తన అభిమానాన్ని చాటుకుంటున్నారని అంటున్నారు.ఇదే సామాజిక వర్గం చేతిలో ఉన్న ఓ మీడియా సిండికేట్ అందుకే రేవంత్‌ని ఆకాశానికెత్తుతు న్నాయి.ఆయన పాలన బాగుందని ఆయనకు తిరుగులేదని తాటికా యంత అక్షరాలతో రాస్తున్నాయి. ఇదంతా కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న ప్రేమ కానేకాదు.కేవలం తమ కొమ్ముకాసే మనిషి సీఎంగా ఉన్నా రనే అభిమానంతో మాత్రమేనని కొందరు పార్టీ నేతలు అంటున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాక మునుపే పార్టీలో తనకు పోటీ అనుకున్న సీనియర్ నేతలపై విజయవాడ కేంద్రంగా సోషల్ మీడియాను ఏర్పాటు చేసుకుని దాడి చేశారనే ప్రచారం ఉంది. కాంగ్రెస్‌లో పుట్టి కాంగ్రెస్‌లో పెరిగిన సీనియర్ నేతలను పార్టీ మారుతున్నారంటూ తప్పుడు ప్రచారం చేయించి వారి గౌరవాన్ని ప్రజల్లో,పార్టీలో తగ్గించే ఎత్తుగడ సోషల్ మీడియా ద్వారా చేసినట్లుగా చాలామంది సీనియర్ నేతలు బాధపడినట్లుగా ప్రచారం ఉంది.వాస్తవానికి కాంగ్రెస్ అధిష్టానానికి సీఎం రేవంత్ ఏం చెప్పి ఒప్పించారో తెలియదు కానీ పార్టీ అధికారంలోకి రాగానే సీనియర్ నేతల ని కాదని సీఎంగా రేవంత్‌కి అవకాశం ఇచ్చారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా సీఎం రేవంత్ తన మాట వింటలేరనే కారణంతో కొందరు సీనియర్ మంత్రులను తప్పించే ఎత్తుగడ వేసినట్లుగా ఆరోపణలు వచ్చాయి.తనకు అను కూలంగా ఉండే మీడియాల్లో కొందరు మంత్రుల క్యారెక్టర్‌ని దెబ్బతీసే కథనాలను ప్రసారం చేయించారనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఇదంతా ఇలా ఉంటే ఇప్పుడు కానీ భవిష్యత్‌లో కానీ తన సీఎం కుర్చీకి ఎసరు వచ్చే పక్షంలో తన స్వంత బలాన్ని చూపెట్టుకోవడానికి బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన శాసనసభ్యులకు కాంగ్రెస్ కందువాలు కప్పి ఫిరాయింపుల పర్వానికి తెరలే పడం చూశాం.ఓ వైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫిరాయింపులకు వ్యతిరేకంగా పోరాడు తుంటే ఆ పార్టీ ముఖ్యమంత్రే ఇలా ఫిరాయింపుల ను ప్రోత్సహించడం పార్టీకి తీరని డ్యామేజ్ ఏర్పడింది.ఈ ఫిరాయింపులతో పార్టీకి నష్టమే తప్ప ఏ మాత్రం లాభం లేదని పలువురు సీనియర్ నేతలు మొరపెట్టుకున్నా సీఎం రేవంత్ రెడ్డి తన ముందు చూపుతో వారిని పార్టీలో చేర్చుకుని పార్టీ పరువును కోర్టు మెట్ల ముంగిట నిలబెట్టారు.ఈ విషయమే ఇప్పుడు జీవన్ రెడ్డి రూపంలో బయట పడింది.నిజంగా ఇతర పార్టీల నుంచి వచ్చిన ఫిరాయింపుదార్లకు పెద్దపీట వేస్తూ యేండ్ల తరబడి కాంగ్రెస్ జెండాలు మోసిన కాంగ్రెస్ కార్యకర్తలకు,నాయకులకు చాలా నియోజకవర్గాల్లో ప్రాధాన్యం దక్కడం లేదు.దీంతో వారంతా లోలోన రగిలిపోతున్నారు.ఇదిలా ఉంటే రాజ్యసభ అభ్యర్థిత్వానికి వేం నరేందర్ రెడ్డిని ఎంపిక చేయడంతో ఈ అసంతృప్తి మరింత రగిలేలా చేసింది.వాస్తవానికి వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవ ఏంటి? ఆయన ఎన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో ఉన్నారు? ఆయనకు ఇప్పటికీ సీఎం సలహాదారుగా కీలక పదవి ఉండగా ఇంకొక పదవి ఎందుకని పలువురు పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఈ పదవి బీసీలకంటూ ఆశ పెట్టి టీపీసీసీ చీఫ్ ప్రకటనలు ఇచ్చారు.తీరా ఆ వర్గాలకు మొండి చేయి చూపడంతో రేవంత్‌పై పార్టీలో అన్ని వర్గాల వారు రగిలిపోతున్నారు.అయితే తెలుగుదేశం నుంచి కాంగ్రెస్‌లో చేరిన వర్గాలు,తెలుగుదేశం అభిమానులు,తెలుగుదేశం అనుకూల మీడియాకు మాత్రం రేవంత్ గొప్ప నాయకుడిగా కన్పిస్తున్నారు. రేవంత్ కూడా ఈ వర్గాల మద్దతు ఉంది కావున తన భవిష్యత్ ఇంకో దారిలో ఉండటానికి మార్గాలను ఏర్పాటు చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. రేవంత్ రెడ్డి మొదటి నుంచి కాంగ్రెస్ వాది కాదు.ఆయన కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీలను ఫిరాయించి వచ్చిన వ్యక్తే.రేపొద్దున కాంగ్రెస్‌లో తన మాట చెల్లుబాటు కాని పక్షంలో తన దారి తను చూసుకోవడంలో వింతేమీ ఉండదు.అందుకు తగ్గ లాబీయింగ్ చంద్రబాబు రూపంలో ఉండనే ఉంది.కాంగ్రెస్ బద్ధ రాజకీయ శత్రువు బీజేపీ కూటమిలో ఉండే పార్టీతో రేవంత్ బలాన్ని గట్టిపర్చుకుంటుంటే కాంగ్రెస్ సీనియర్ నేతలు హెచ్చరికలు జారీచేస్తున్నా పార్టీ అధిష్టానం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటుండటం ఆ పార్టీ కొంపముంచేదే.ఇప్పుడు జీవన్ రెడ్డి చేసిన విమర్శల ఉద్దేశ్యం కూడా అదే..పార్టీలో వలసవాదులకే అవకాశం ఉందని..అడుగులకు మడుగులు ఒత్తే వారికే పదవులు దక్కుతున్నాయని ప్రధానంగా విమర్శలు చేయడంపైన పార్టీ అధిష్టానం నజర్ వేయాల్సిందేనని ఆ పార్టీ నేతలంటున్నారు.ఎందుకంటే నేడు జీవన్ రెడ్డితో మొదలయిన పొమ్మనే పొగబెట్టుడు కార్యం రేపొద్దున ఎవరిదాకా వస్తుందో తెలియదు. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డి పదేపదే అంటున్నారు కదా..వచ్చే ఎన్నికల్లో గెలిచేది మేమే..నేనే సీఎం ఎవడు అడ్డొస్తాడో చూస్తా..తొక్కుతా...చీరుతా..ఇదే నా సవాల్ అంటూ చెలరేగిపోవడం వెనక మర్మం పక్క పార్టీలను ఉద్దేశించి కాదు.కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ వస్తే ఎవరు సీఎం అయితే ఏంటి? పక్క పార్టీలు ఎందుకు అడ్డుకుంటాయి? వాటికి ఏం అవసరం? అయితే సీఎం పదవికి అడ్డొస్తే తొక్కుతా అనే పద ప్రయోగం వెనక స్వంత పార్టీ సీనియర్ నేతలని ఉద్దేశించి చేసినవే.ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. మొత్తం మీద సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ ఎత్తుగడలని,నైజాన్ని జీవన్ రెడ్డి బుధవారం నాడు తన రాజీనామా సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్తిగా ఎండగట్టారు.గతంలో ఎవరూ జీవన్‌రెడ్డిలా సూటీగా స్పష్టంగా రేవంత్ నైజాన్ని చేస్తున్న రాజకీయంపైన దాడిచేసినవారు లేరు.ఇప్పుడు జీవన్‌రెడ్డి రాజీనామా సందర్భంగా చేసిన విమర్శల ప్రభావం కాంగ్రెస్ పార్టీ మీద తప్పక ఉంటుంది. నేడు జీవన్ రెడ్డి చేసిన ఆరోపణలను పార్టీ అధిష్టానం తేలిగ్గా తీసుకుంటే తీసుకోవచ్చు.ఎందుకంటే కాంగ్రెస్‌లో నేతలు వస్తుంటారు..పోతుంటారు.కానీ జరుగుతున్న తప్పులను సరిదిద్దుకోకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదు.ఇప్పటికే రాష్ట్రంలో రేవంత్ సర్కార్‌పైన క్షేత్రస్థాయితీ వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంది.కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ప్రతిపక్ష పార్టీల అక్కర్లేదు.స్వంత పార్టీ నేతలు,కార్యకర్తలే ఈ మారు కాంగ్రెస్‌కు ఓటమి శాసనం లిఖించనున్నారనే సంకేతాలున్నాయి.దీనికి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వలసవాదానికే పెద్దపీట అనేదే. కాంగ్రెస్ ఉంటే ఏంటి పోతే ఏంటి? సీఎంగా నా కోరిక తీర్చుకున్నా..అనే భావన రేవంత్‌లో ఉండొచ్చు..కానీ కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఈసారి చేయి జారితే ఇక భవిష్యత్ అంధకారమే.ఇప్పటికే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభ క్షణించింది.కనీసం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనైనా ఏం జరుగుతుందో తెలుసుకోకపోతే ఎలా? అంత తీరిక లేని వ్యవహారాలు ఆ పార్టీ అగ్రనేతలకు ఏం ఉంటాయో తెలియదు.నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా..జాప్యానికి పెద్దన్నలాగా ఆ పార్టీ వ్యవహారాలుంటాయి.ఇది జీవన్ రెడ్డి రూపంలో మరోమారు నిరూపితమైంది.జీవన్‌రెడ్డి లాంటి సీనియర్ నేత పార్టీని వీడుతున్నారనే సంకేతాలు నెలల ముందే వెలువడినా చేజారకుండా చూడటంలో నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తోంది. ఎందుకంటే పొమ్మనే పొగ జీవన్ రెడ్డికి పెట్టారనేది ఇంతకన్నా రుజువు ఏం కావాలి. జీవన్ రెడ్డికి కూడా ఈ నిర్లక్ష్యమే మడేలా చేసింది.పార్టీని వీడేలా చేసింది. దీనిని బట్టి అర్థం చేసుకోవాల్సిందేంటంటే కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డికి అడ్డొస్తే పొమ్మని పొగబెడతరు.ఆ పొగను భరిస్తూ ఉంటే ఉండాలి.లేదంటే జీవన్‌రెడ్డిలా ఎదురు తిరగాలి.అధిష్టానం మాత్రం పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తున్నాం,గౌరవిస్తాం..పార్టీనే నమ్ముకున్నవారికి న్యాయం చేస్తామంటూ సిద్ధాంతాలు చెబుతూ ఉంటారు.కానీ రాష్ట్రాల్లో జరిగేది భిన్నమైన పరిణామాలు..కుమ్మక్కు రాజీకీయాలే..

.............

మానసాని కృష్ణారెడ్డి
9618616110
8074124190

........................